విశాలాంధ్ర కృష్ణా జిల్లా

అరాచక పాలన ఇంకా ఎంతకాలమో సాగదు : ఫిలిప్

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన అరాచక పాలనతో ప్రతిపక్షాల నోరు నొక్కేస్తున్నారని, ప్రజలు త్వరలోనే వారికి బుద్ధి చెప్తారని ఏఐటీయూసీ కృష్ణాజిల్లా ఉప ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్ అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులు మరియు ఏజెంట్ల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఈ నెల 15వ తేదీ విజయవాడ ధర్నా చౌక్‌లో జరగనున్న న్యాయపోరాట దీక్షకు ప్రభుత్వ అనుమతి లేదని, దీనిని ధిక్కరించి విజయవాడ వెళ్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బుధవారం చిలకలపూడి పోలీసుల వారు ఇచ్చిన నోటీసు అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో అగ్రిగోల్డ్ బాధితులకు తన ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలలో న్యాయం చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చకుండా జాప్యం చేస్తూ మొండి చేయి చూపారని, చివరకు ఆఖరి బడ్జెట్ లో కూడా దానిపై నోరు మెదపలేదని, ప్రజలకు మేలు చేయలేని ముఖ్యమంత్రి తన అసమర్థ పాలనను కప్పిపుచ్చుకోవడానికి బాధితులు తరఫున న్యాయపోరాటం చేస్తున్న ప్రతిపక్ష నేతల అక్రమ అరెస్టులు గృహనిర్బంధాలు చేయిస్తున్నారని, ప్రజలు త్వరలోనే వారిని ఇంటికి పంపిస్తారని హెచ్చరించారు. ఇటువంటి బెదిరింపులకు లొంగేది లేదని, చిన్న మొత్తాలతో పొదుపు చేసుకుంటున్న సామాన్య ప్రజల సమస్యను తీర్చకపోగా అక్రమ అరెస్టులు చేయించడం వైసీపీ ప్రభుత్వ అనాలోచిత చర్యలకు బలి అవుతున్న ప్రజలను కాపాడేందుకు ఎటువంటి త్యాగమైనా చేస్తామని అన్నారు.

ఏపీజేఏసీ సభ్యులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

విశాలాంధ్ర-కూచిపూడి : తమ న్యాయమైన కోరికల సాధనకోసంఏ.పీ. జె.ఏ.సి(ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక మరియు పెన్షనర్ల కార్యాచరణ కమిటీ) మొవ్వ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం మొవ్వ తాసిల్దార్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసి తాసిల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మికు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం 12వ పిఆర్సి వేసినప్పటికీ దానిపై ఏ విధమైన పురోభివృద్ధి కనపడకపోవడం లాంటి పలుసమస్యలపై నిర్వహించే శాంతియుత పోరాటాలలో భాగంగా నల్ల బ్యాగ్యాలతో నిరసన తెలియజేసినట్లు సంఘ నేతలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ మొవ్వ యూనిట్ అధ్యక్షుడు.బి. సుధాకర్, కార్యదర్శి జి .శామ్యూల్, కోశాధికారి బి నాగేంద్రరావు, ఉపాధ్యక్షులు సిహెచ్ కృష్ణ, సంయుక్త కార్యదర్శి సిహెచ్ జయశ్రీ, పంచాయతీరాజ్ మినిస్టర్ యూనియన్ అధ్యక్షుడు ఆలీ తదితరులు పాల్గొన్నారు.

తీర ప్రాంతంలో గస్తీకి పటిష్ట చర్యలు

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : తీర ప్రాంత సెక్యూరిటీ పోలీస్ స్టేషన్లలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ రాజాబాబు తెలిపారు. కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి తీర ప్రాంత భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తీర ప్రాంత సెక్యూరిటీ పోలీస్ స్టేషన్లలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గిలకలదిండి, ఒర్లగొందితిప్ప, పాలకాయతిప్ప మూడు తీర ప్రాంత పోలీస్ స్టేషన్లకు కాంపౌండ్ వాల్, అప్రోచ్ రోడ్ల నిర్మాణం, నీటి వసతి, వీధిలైట్ల ఏర్పాటుకు అంచనాలు రూపొందించి రిపోర్టు సమర్పించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా మంగినపూడి, పెదగొల్లపాలెం బీచ్ లతోపాటు గిలకలదిండి, ఒర్లగొందితిప్ప, పాలకాయ తిప్ప తీర ప్రాంత సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ల వద్ద హెచ్చరికల బోర్డులు, సీసీ కెమెరాలు, వాచ్ టవర్ల ఏర్పాటుకు అందుబాటులో గల నిధులను సమకూర్చునున్నట్లు కలెక్టర్ తెలిపారు. పండుగలు, వారాంతపు రోజులలో బీచ్ సందర్శకులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, ఆయా బీచ్ ల వద్ద నిపుణులైన గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా తీర ప్రాంత గస్తీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత ప్రాంతాల్లో తరచుగా తనిఖీలు చేపట్టాలన్నారు. సముద్రం లోపల నుంచి తీరానికి వచ్చే మత్స్యకారుల గుర్తింపును తప్పనిసరిగా తనిఖీ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కస్టమ్స్ ప్రివెంటివ్ కమిషనరేట్ జాయింట్ కమిషనర్ కే మురళీధర్ ఐఆర్ఎస్, అడిషనల్ ఎస్పీ జి వెంకటేశ్వరరావు, మెరైన్ అడిషనల్ ఎస్పీ జిబిఆర్ మధుసూదనరావు, ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ ఏ చంద్రశేఖర్, కలెక్టరేట్ సమన్వయ విభాగం సూపరింటెండెంట్ వై దుర్గా కిషోర్ ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి : మేయర్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని 18 వ డివిజన్ మరియు 40వ డివిజన్‌లో నిర్వహించిన రెండో విడత 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో మచిలీపట్నం నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైద్యాధికారులు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఆమె పలురకాల వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ డిప్యూటీ మేయర్ మడపాటి విజయలక్ష్మి పట్టణ అధ్యక్షులు షైక్ సిలర్ దాదా 18 వ డివిజన్ కోర్పొరేటర్ మేకల సుబ్బన్న, 40వ డివిజన్ ఇంచార్జ్ రంగా, కార్పొరేటర్లు మిరియాల బసవపూర్ణమ్మ రాసంశెట్టి వాణి శ్రీ ,మరీదు రటలమ్మ కో ఆప్షన్ సభ్యులు మట్టా తులసమ్మ బేతపూడి రవి, 38 వ డివిజన్ ఇంచార్జ్ రేణుక గుప్తా, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు వైద్య అధికారులు,మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కలంకారి, పురాతన బ్లాక్ ప్రింటింగ్ ఆర్ట్: లక్ష్మీ సమరం

విశాలాంధ్ర-గూడూరు: పుణ్యవతి కలంకారి మరియు హ్యాండ్లూమ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కొత్త యూనిట్ గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామం ప్రారంభోత్సవ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి విజయవాడ ప్రెసిడెంట్ డాక్టర్ బొల్లినేని కీర్తి మరియు సెక్రటరీ జి లక్ష్మీ సమరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కలంకారి, పురాతన బ్లాక్ ప్రింటింగ్ ఆర్ట్ వాసవ్య మహిళా మండలి వారు హెచ్సీఎల్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో కలంకారీ క్లస్టర్ అభివృద్ధి కొరకు కళాకారుల జీవనోపాధి మెరుగుదల మరియు నైపుణ్య అభివృద్ధి కొరకు పనిచేస్తున్నారు. కప్పలదొడ్డిలో పుణ్యవతి కలంకారి అండ్ హ్యాండ్లూమ్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్" ప్రింటింగ్ యూనిట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన డాక్టర్ బొల్లినేని కీర్తి మాట్లాడుతూ కలంకారి అభివృద్ధి కొరకు వాసవ్య మహిళా మండలి సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలంకారి కళ లో అనుభవజ్ఞుడు పిచ్చుక నాగేంద్ర భీమ లింగం, వాసవ్య మహిళా మండలి సభ్యులు, కలంకారీ కార్మికులు, చేనేత కార్మికులు, మరియు గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన, టీడీపీ శ్రేణులు కలిసి పనిచేయాలి

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : రానున్న ఎన్నికల్లో జనసేన టిడిపి శ్రేణులు కలిసి పనిచేయాలని జనసేన మచిలీపట్నం ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ తెలిపారు. బూత్ కన్వీనర్లు ఓటర్ల జాబితాపై పూర్తి అవగాహన కల్పించుకోవాలని ప్రతి ఒక్క ఓటు విలువైనదేనని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసేన టిడిపిపొత్తు ఏర్పరుచుకున్నాయని పొత్తు ధర్మాన్ని పాటిస్తూ జనసేన టిడిపి శ్రేణులు ఐక్యంగా ముందుకు వెళ్లాలని 2024లో జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షుడుగల్లా తిమోతి, సర్పంచ్ బొమ్మసాని నరేష్, జిల్లాఉపాధ్యక్షుడు వంపుగడవలచౌదరి,కార్యదర్శి జన్నునాగరాజు, నగర అధ్యక్షులు గద్దంరాజు, జనసేన పార్టీ నాయకులుమోకారవి బావిరెడ్డిమురళి, బడేవెంకటేశ్వరావు, దారపు రెడ్డి నాగరాజు,యడ్లపల్లిగణేష్, కంచర్లపల్లిసీతయ్య, బ్రహ్మానందం,చిల్లంకుర్తి పిచ్చేశ్వరరావు, కాట్రగడ్డ నాంచారయ్య,అనిల్ బాబు, సాయి, బావిరెడ్డిమురళి, బొమ్మ సానినరేశ్,కర్ర రామకృష్ణ, అడుసుమిల్లి శ్రీనివాస్, పవన్, గణేశ్, గోపి, నూకలసురేష్ బాబు తదితర మండలపార్టీ నాయకులు పాల్గొన్నారు. జనసేన పార్టీ మండల నాయకులతో సమావేశం నిర్వహించార ఈసందర్భంగా లిబండి రామకృష్ణ మాట్లాడుతూలి రానున్న ఎన్నికల్లో లిజనసేన టిడిపి శ్రేణులులి కలిసి పనిచేయాలని బూత్ కన్వీనర్లు ఓటర్ల జాబితా పై పూర్తి అవగాహన కల్పించుకోవాలని ప్రతి ఒక్క ఓటు విలువైనదేననిఅన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీఅధ్యక్షుడుగల్లా తిమోతి, సర్పంచ్ బొమ్మసాని నరేష్, జిల్లాఉపాధ్యక్షుడు వంపుగడవలచౌదరి, కార్యదర్శి జన్నునాగరాజు, నగర అధ్యక్షుడు గద్దంరాజు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతులు, మహిళలకు లబ్ధి : సింహాద్రి

విశాలాంధ్ర-అవనిగడ్డ : మహిళలకు, రైతులకు లబ్ధి చేకూర్చే ఇటువంటి ప్రాజెక్టులను ప్రోత్సహించాలని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. లంకమ్మ అమ్మవారి ఆలయం ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఫార్మర్స్ పరివార్ హోల్ సేల్ మార్ట్‌ను సింహాద్రి రమేష్ బాబు బుధవారం ప్రారంభించి మాట్లాడారు. మహిళలు తయారు చేసిన పచ్చళ్ళు, పిండి వంటకాలకు, రైతులు పండించిన ఆహార ఉత్పత్తులకు మధ్య దళారులు లేకుండా నేరుగా కొనుగోలు చేసి మార్కెట్ సాధుపాయం కల్పిస్తున్న ఫార్మర్స్ పరివార్ ఉత్పత్తులను ప్రజలు వాడుకునే విధంగా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. ఫార్మర్స్ పరివార్ సి.ఇ.ఒ తుర్లపాటి సురేష్ మాట్లాడుతూ 5 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఫార్మర్స్ పరివార్ హోల్ సేల్ మార్ట్‌లు తెలంగాణాలో 65 ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ మాదుగులలో నూతనంగా అవనిగడ్డలో ప్రారంభించామన్నారు. రైతులు పండించిన ఆహార ఉత్పత్తులు, మహిళలు తయారు చేసిన పచ్చళ్ళు, పిండి వంటలను సేకరించి థాయ్‌లాండ్, మలేషియా, సింగపూర్, శ్రీలంక వంటి దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు. దళారుల ప్రమేయం లేకపోవడం వల్ల రైతులకు, వినియోగదారులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. మేనేజర్ సాయి జ్యోత్స్న మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో ఫార్మర్స్ పరివార్ మార్ట్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి తుంగల సుమతీదేవి, ఆర్ అండ్ బి డిఇ వరలక్ష్మీ, డిఆర్‌డిఏ ఏరియా కో ఆర్డినేటర్ రవి మహిళలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన తహసీల్దార్

విశాలాంధ్ర -కూచిపూడి : మొవ్వ తహసీల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టిన సిహెచ్ వెంకటలక్ష్మి జిల్లా అధికారుల సూచనలతో త్వరలో జరగనున్న ఎన్నికలలో భాగంగామండలంలోని పోలింగ్.కేంద్రాలను పరిశీలించారు. ఆమె అయ్యంకి, పెదసనగల్లు, భట్లపెనుమర్రు, కారకంపాడు, చినముత్తేవి, అవురిపూడి, పాలంకిపాడు, మంత్రిపాలెం,నిడుమోలు, మల్లేశ్వరం, మాకులవారిపాలెం,పద్దరాయుడుతోట, కాజ, పెదముత్తేవి, మొవ్వ పంచాయతి గ్రామలలో గల పోలింగ్ బూత్.లను పరిశీలించారు. ఆయా కేంద్రాలలో గల విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం, గాలి, వెలుతురు సౌకర్యం, వృద్ధులకు దివ్యాంగులకు అవసరమైన రాంపుల సౌకర్యం, తదితరఅవసరాలను పరిశీలించి సంబంధిత విఆర్వోలకు, పోలింగ్ కేంద్రాల అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆమెతో పాటు ఎలక్షన్ డి.ఈ.ఓ. వి. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలపై అవగాహన

మొవ్వ మండల తహసిల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి (ఏ.ఈ.ఓ) ఆదేశాలతో మండలంలో గల 54 కేంద్రాలలోని పోలింగ్ కేంద్రాల అధికారులు ఓటర్ల దగ్గరికే నేరుగా వెళ్లి వారి యొక్క పోలింగ్ కేంద్రం వివరాలను తెలిపి దానిపై అవగాహన కల్పిస్తున్నారు. ఈనెల 16 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా కూచిపూడి సచివాలయ వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్.పీ. ఉమామహేశ్వరరావు 188 వ పోలింగ్ కేంద్ర పరిధిలో ఓటర్లకు ఆ కేంద్ర వివరాలను తెలుపుతూ అవగాహన కల్పిస్తున్నారు. అలాగే కూచిపూడి సచివాలయంలోని బి.ఎల్.ఓ.లు ఎం ఖాసిం, ఏ.ఫణీంద్ర, బి. వినోద్ తమ తమ కేంద్రాలలోని ఓటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి పోలింగ్ కేంద్ర వివరాలు తెలిపారు.

విద్యార్థులకు పోలీసుల కౌన్సిలింగ్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వలోగల విద్యాసంస్థల వద్ద ఏ విధమైన అల్లర్లు, ఈవ్.టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కూచిపూడి ఎస్సై టి శ్రీనివాస్ సూచనలతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగానే బుధవారం సాయంత్రంవి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల, క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్.కళాశాల, శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంతంలో ఏఎస్ఐ సయ్యద్ అబ్దుల్ విక్రం పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం కూడా కలిసి రావడంతో ముందు జాగ్రత్త చర్యగా పెట్రోలింగ్ కొనసాగించి విద్యార్థిని విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి జాగ్రత్తగా చదువుకొని ఉన్నతులుగా ఎదగాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఎవరైనా ఈవ్. టీజింగ్ పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, దీనితో దానిలో పాల్గొన్న విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరించారు.

ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర అవనిగడ్డ : జెఏసి ఆధ్వర్యంలో ఉద్యోగులు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించి పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఎం.ఆర్.ఓ ఎం సునీల్ కుమార్‌కు అందచేశారు. రాష్ట్ర జె.ఏ.సి పిలుపు మేరకు ఉద్యోగ, ఉపాధి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉద్యోగ సంఘాలు నల్లరిబ్బనులు ధరించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిమాండ్ చేస్తూ నిరసన తెలియచేశారు. బకాయిలు, డిఏ ఎరియర్స్ , సరెండర్ లీవ్స్, పి.ఎ.ఐ.ఆర్, ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు ఈ నెల 14 నుండి 27 వ తేది వరకు పలు విధాలుగా నిరసనలు తెలియచేయడం జరుగుతుందని ప్రభుత్వం దిగి రాకపోతే నిరావధిక దీక్షలు కొనసాగుతాయని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలు అబ్దుల్ హబీబ్, సురేష్, రేపల్లె అనురాధ, పద్మలతో పాటు పెద్ద ఎత్తున నేతలు పాల్గొని నిరసన తెలియచేసి పలు డిమాండ్‌లతో కూడి వినతి పత్రాన్ని ఎం.ఆర్.ఓ కి అందచేశారు.

కళింగ సాధికారిక కమిటీ జిల్లా అధ్యక్షుడిగా ప్రభాకార్

విశాలాంధ్ర-గుడివాడ : టిడిపి అధినేత నారా చంద్రబాబు ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా కళింగ సాధికారికి కమిటి అధ్యక్షుడిగా సింగవరపు ప్రభకారర్ నిమించడం అభినందనీయమాని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాములు అన్నారు. బుధవారం టిడిపి కళింగ సాధికారిక కమిటి అధ్యక్షుడు ప్రభాకార్ రావి, రాములను కలసి పుష్పగుచ్చాలు అందజేశారు. అనతరం ప్రభాకార్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చేందుక కళింగ సాధికారిక కమిటి పనిచేస్తుందన్నారు. కమిటి సభ్యులు తమ్మినేని చంద్రశేఖర్, మజ్జాడ వాసుధరావు, కె.శ్రీనివాసరావు, టి.లక్ష్మణరావు, సి.అప్పారావు, బి.వెంకటమాధవరావు, జనర్ధనరావు ధలయ్య, ప్రసాద్, రాజారావు, ఆంనదరావు, లోకేష్‌రావు, శివారామకృష్ణ, అప్పారావు, నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్నాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: జిల్లా వ్యాప్తంగా జల్లెడపడుతూ, అక్రమ మద్యం రవాణాకు విక్రయాలకు అడ్డుకట్ట వేస్తున్నారు జిల్లా పోలీసు యంత్రాం. ఇందులో భాగంగా ఈ రోజు ఇనకుదురు ఎస్ ఐ గారికి రాబడిన సమాచారం మేరకు బందరు ఇన్చార్జి డిఎస్పి నాగరాజు ఆధ్వర్యంలో, ఇనకుదురు సీఐ పర్యవేక్షణలో రాబడిన సమాచారం మేరకు ఎస్సైతమ సిబ్బంది తో కలిసి తనిఖీలు నిర్వహించగా ఓడుగు ఏడుకొండలు పాండురంగారావు 42 గారాలదిబ్బకు చెందిన వ్యక్తి కొజ్జిల్లి పేట సందు లో మద్యం విక్రయిస్తుండడంతో అందిన సమాచారం మేరకు అతడిని గుర్తించి, అతని వద్ద నుండి 10 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని ఇనకుదురు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.

చదువుల తల్లికి నీరాజనాలు

విశాలాంధ్ర-కూచిపూడి : వసంత పంచమి సందర్భంగా బుధవారం మొవ్వమండలంలో అక్షరాభ్యాసాలు చదువులతల్లికిపూజలు నిర్వహించారు. "సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణీ..." అంటూ వీణపాణికి పలు పాఠశాలల్లో ఈ వేడుకలు నిర్వహించారు. కాజ శ్రీ ఫేకేటినరసారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు టీ.వీ. రమణి పర్యవేక్షణలో సరస్వతి దేవి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. అలాగే కోసూరు, మొవ్వ, పెదముత్తేవి హైస్కూల్ కొండవరం మండల పరిషత్ యాజమాన్యంలోని పాఠశాలలో గల సరస్వతి దేవి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్‌ఓరియంటల్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు ఎన్ఎస్ సాయికుమార్ ఆధ్వర్యంలో సరస్వతి దేవి చిత్రపటానికి ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక వేదిక్.శ్రీ మేధా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ ఏలేశ్వరపు రాధిక సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలునిర్వహించారు.

టీడీపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక ఏలూరురోడ్డులోని వెంకటేశ్వర రెస్టారెంట్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము నెతృతంలో ఏర్పాటు చేసిన కార్యాలయాని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్‌లతో కలసి వెనిగండ్ల రాము బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

18న ఉమ్మడి కృష్ణా జిల్లా ఖో ఖో జట్ల ఎంపిక

విశాలాంధ్ర-గుడివాడ : ఉమ్మడి కృష్ణా జిల్లా ఖో ఖో సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18 తేదీన పురుషుల, మహిళల ఉమ్మడి కృష్ణా జిల్లా ఖో ఖో జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్టు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మడక ప్రసాద్, ఎం వి సత ప్రసాద్ లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలు గుడివాడ ఎస్.పి.ఎస్ మున్సిపల్ హై స్కూల్‌లో నిర్వహిస్తునట్లు తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్‌కార్డు, మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో 18 తేదీ మధ్యాహ్నం 2 గంటలకు హాజరు కావాలని తెలిపారు. ఎంపికైన జట్లు ఈనెల 24 నుంచి 26 వరకు సామర్లకోటలో జరిగే అంతరజిల్లాల పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఓట్లు మావి సీట్లు మీవా - బీఎస్పీ

విశాలాంధ్ర-గుడివాడ : ఓట్లు మావి సీట్లు మీవా అనే బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్రవ్యాప్త గోడ పత్రికను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి బోసుబాబు, జిల్లా కార్యదర్శి వార పాపారావు. జిల్లా ఇంచార్జ్ దారం కరుణాకర్, నియోజకవర్గ అధ్యక్షులు ముప్పూరు మరియుబాబు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మందపాటి బాబురావు, నాయకులు మన్నేపల్లి నాగేశ్వరరావు, దోమతోటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

పక్షవాత బాధితునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అవనిగడ్డ : పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి శ్రీరామ వేల్ఫేర్ సోసైటీ కన్వినర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అవనిగడ్డలో పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న వ్యాపారి సుబ్బారావు పక్షవాతంతో బాధపడుతూ ఆర్థిక పరిస్థితులతో పూట గడవని దీనావ్యవస్థలో ఉన్న సుబ్బారావు కుటుంబ సభ్యులను బుధవారం శ్యామ్ కిషోర్ నాయుడు వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి వైద్యం గురించి ఆరా తీసి 5 వేల రూపాయలను సాయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వార్డు సభ్యులు కాశీం సాహేబ్, తోట నరసింహానాయుడు, సైకం శ్రీనివాసరావు, మోపిదేవి కోటేశ్వరరావు, సి.హెచ్ గంగాభవాని, సాయి ఫణీంద్ర, గంగాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

17న మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరులోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 17న గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశము నిర్వహిస్తున్నట్టు మండల పరిషత్ అధికారి దారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కొడాలి సురేష్ అధ్యక్షత వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు,అన్ని గ్రామాల పంచాయితీ సర్పంచ్ లు,మండలంలోని సంబంధిత అధికారులు అందరూ సమగ్ర నివేదికతో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర-కూచిపూడి : పేదల సంక్షేమమే ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి లక్ష్యమని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలం పెదసనగల్లులో బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కైతేపల్లి అన్నామణి, ఎంపీపీ. కొండేటి ఇందిర, జడ్పీటీసీ రాజులపాటి పార్వతి, పంచాయతీరాజ్ ఏ .ఈ .బి రామారావు, హౌసింగ్ ఏఈ భాస్కరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఈ కె ఎస్ ఆర్ కె ప్రసాద్ మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు..

మహిళకు ఎమ్మెల్యే కైలే ఆర్థిక సాయం



మొవ్వమండలం భట్ల పెనుమర్రుగ్రామంలోనిరుపేద వితంతుమహిళకు బుధవారం ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆర్థిక సాయం చేశారు. అధికారుల నిర్లక్ష్యంలో భర్తను కోల్పోయిన పేద మహిళ.షేక్.రసూల్.బి.కు ఎం.ఎల్.ఏకైలే అనిల్.అందించిన రూ. 25వేలును ఎంపిపి కొండేటిఇందిర, చందు దంపతులు, వైస్.సర్పంచ్. చలసాని వెంకటరత్నం ద్వారాపెడసనగల్లులో పంపిణీచేశారు..

గ్రామస్తులతో మాటామంతి

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడటంతో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గ్రామ గ్రామాన పల్లెబాట పల్లెనిద్ర కార్యక్రమం తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామ సర్పంచ్ సప్పిడి సమీరా కిషోర్ గృహం లో పల్లెనిద్ర అనంతరం గ్రామంలోని ముఖ్య నాయకులతో మాట మంతి బుధవారం నిర్వహించారు. అనంతరం భూషణ గూళ్ళ, పెదపారుపూడి, ఈదులమద్దాల, తదితర గ్రామాలలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, మాజీ అధ్యక్షుడు సూరపనేని వెంకటరమణబాబు, కొల్లి రమణ బాబు, దేవినేని శ్రీనివాస్, శ్రీకాంత్, గోవాడ రాంబాబు, గోగం రామారావు, తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు : కర్లపాటి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వేజ్ సికర్స్ కు సకాలంలో కూలీ చెల్లించవలసిన బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిదేనని కృష్ణాజిల్లా అంబుడ్స్ పర్సన్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు.మండల కేంద్రమైన గుడ్లవల్లేరు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రజా తనిఖీలో పాల్గొని పథకం అమలు తీరుని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలులో వేజ్ సికర్స్ కు ఏమైనా ఇబ్బందులు ఉన్నా, ఏదైనా అవినీతి జరిగినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే ఏ స్థాయిలో అయినా అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పథకం అమలులో లోపాలు ఉన్నా, వేతన దారులకు నష్టం కలిగిన తన దృష్టికి 78937 55 794 , 9154022922 తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం పలు మండలాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. పథకం అమలు, వేతన చెల్లింపులు, వారి హక్కులపై వేతనదారులతో ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమములో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కొడాలి సురేష్, మండల పరిషత్ అధికారి దారపు శ్రీనివాస్,పి డి సూర్యనారాయణ, ఎపిడి నాంచారయ్య, ఎపిడి లక్ష్మారెడ్డి, క్యూసి సురేష్, ఎపిఓ రాంప్రసాద్,ఎస్ఆర్పి రాజు,అంబడ్స్ శ్రీనివాసరావు,టెక్నికల్ అసిస్టెంట్ దొండపాడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తక్షణమే ఉద్యోగులకు ఐఆర్‌ను ప్రకటించాలి

విశాలాంధ్ర-గుడివాడ : నాలుగున్న సంవత్సరాలుగా ప్రభుత్వం ఉద్యోగులను చూలకనగా చూస్తు, ఉద్యోగుల దాచుకున్న సొంత డబ్బును కూడ ఇవ్వకండ మోసం చేస్తుందని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జెఏసి నాయకులు షేక్ ఫరీద్‌బాషా, డి.చంద్రశేఖర్, జి.రాజేంద్రప్రసాద్, పూజేశ్వరరావు, నిర్మల ఫ్లోరెన్స్, విద్యావతి, తదితరులు ఆర్‌డిఓ కార్యాలయం ఏఓకు విన్నతి పత్రాన్ని అందజేశారు. బుధవారం స్థానిక ఎన్‌జిఓ కార్యాలయం నుండి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జెఏసి నాయకులు నల్ల బ్యాడ్జిలు పెట్టుకున్ని ర్యాలీగా ఆర్‌డిఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపి విన్నతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే ఉద్యోగస్తులు ప్రభుత్వం నుండి రావలసిన 25వేల కోట్లు వెంటనే చెల్లించలన్నారు. 11వ పిఆర్‌సిని ప్రభుత్వం అములు చేయలేదన్నారు. నేడు 12వ పిఆర్‌సిని కూడ అములు చేయకుండ ఉద్యోగస్తులను మోసం చేస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షర్లులు పాల్గొన్నారు.

రేపు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రదర్శన, సభలు

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో విజయవాడ నగరంలో జరిగే సమ్మె సందర్భంగా నిర్వహించనున్న ప్రదర్శన, సభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు మాట్లాడుతూ ముఠా కార్మికుల పనికి ఉపయోగిస్తున్న ఆటోలపై పోలీస్, ఆర్టీఏ అధికారుల కేసులు, చలానాలు, జరిమానాలు వేలల్లో పెరిగాయని, వీటికి తోడు ఆటోలకు ఉపయోగించే ఆయిల్ ఖర్చు, ఫైనాన్స్, వడ్డీలు, ఆటో మెయిటెనెన్స్ ఖర్చులు విపరీతంగా పెరిగి ముఠా కాఇర్మకుల కష్టపడిన కూలి డబ్బులకు పెద్ద మొత్తంలో గండి పడుతోందన్నారు. ప్రభుత్వాలు పెంచేస్తున్న అన్ని రకాల సరుకుల ధరలు కార్మికులను బాధిస్తున్నాయని చెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వాహనాలు నడిపే డ్రైవర్లకు ఉన్న పాత చట్టాలలో మార్పులు చేసి కొత్త చట్టాల ద్వారా భారీగా జరిమానాలు, జైలు శిక్షలు, వాహన సీజ్ వంటి చర్యలకు పూనుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైవర్లకు భారీ జరిమానా, కఠిన శిక్షలు విధించే 'భారతీయ న్యాయ సంహిత చట్టం' రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వాహనాలకు ఫిట్‌నెస్ విధానాన్ని ఆర్టీఏ విభాగం నుంచి తప్పించి సర్టిఫికెట్ల జారీ చేసే పనిని కాంట్రాక్టు పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించటం జరిగిందన్నారు. ఈ చట్టాలను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా విజయవాడలో ముఠా కార్మికులు, ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 16వ తేది శుక్రవారం ఉదయం 10 గంటలకు విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఏలూరు రోడ్డు మీదుగా లెనిన్ సెంటర్ వరకు కార్మిక ప్రదర్శన అనంతరం లెనిన్ సెంటర్‌లో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ విజయవాడ నగర అధ్యక్షులు కేఆర్.ఆంజనేయులు, ముఠా కార్మిక సంఘం నాయకులు వియ్యపు నాగేశ్వరరావు, సీఐటీయూ నగర కార్యదర్శి ఈవీ నారాయణ, నాయకులు ఎం.అప్పన్న, సీహెచ్.శ్రీరామచంద్రమూర్తి, కొండలరావు, బలగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి సహకారం : ఎంపీ కేశినేని

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : జిల్లా అభివృద్ధికి అన్ని రకాలుగా సహకారం అందిస్తానని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ నిదులతో స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిర్మించనున్న సమావేశ మందిరం, రికార్డు రూమ్‌లకు ఎంపీ కేశినేని, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు బుధవారం శంఖుస్తాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు పరిపాలన మరింత చేరువ చేసేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కొత్త జిల్లాలు ఏర్పాటు చేయటం జరిగిందని, జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలయ్యేలా చేయటంలో కీలకమైన కలెక్టరేట్‌లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టటం జరిగిందన్నారు. ఎంపీ నిదులతో రూ.8లక్షలతో ఏర్పాటు చేసిన ఎంపీల్యాడ్స్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. నేడు కొత్తగా మరిన్ని సౌకర్యాల నిమిత్తం నిర్మాణాలకు శంఖుస్తాపన చేసినట్లు చెప్పారు. జిల్లాలో తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో 270 వాటర్ ట్యాంకుల్లు ఏర్పాటు చేసి మంచినీటిని అందించేందుకు కలెక్టర్ కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో శ్రీనివాసరావు, పంచాయితీరాజ్ ఎస్ఇ వెంకటేవ్వరరావు, సీపీవో శ్రీలత, డీపీఆర్‌వో మోహనరావు, కలెక్టరేట్ ఏవో నాగలక్ష్మి పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

నేడు నీటి సత్యాగ్రహ యాత్ర

విశాలాంధ్ర-ఎ.కొండూరు : మండలంలోని గిరిజన మెట్ట ప్రాంతం గిరిజనయేతర ప్రాంతాలలో కిడ్నీ ప్రభావిత ప్రాంతాల్లో గత 20 రోజులుగా కృష్ణా జలాలు సరఫరా నిలిచిపోవడంతో పలు వార్తా దిన పత్రికలలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కథనాలను చూసి చలించిన అమరావతి జేఏసీ రైతు కన్వీనర్ టిడిపి నాయకులు కొలికపూడి శ్రీనివాసరావు గత సోమవారం చీమలపాడు రామకృష్ణ మ్యాంగో మార్కెట్ యార్డులో జరిగిన టిడిపి నేతల, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నెలకొన్న కిడ్నీ సమస్యపై గిరిజనులు ఇక్కడ పడుతున్న ఇబ్బందులను, ఈ ప్రాంత త్రాగునీరులో సిలికా ఫ్లోరైడ్ ఉన్న సంగతిని, టిడిపి పార్టీ నాయకులు అధికారుల ద్వారా తెలుసుకొని గత కొద్దిరోజులుగా కృష్ణా జలాలు ఎందుకు సరఫరా కావడం లేదో తెలుసుకున్నానని అన్నారు. ఈనెల 12, 13,14 తేదీల్లో కృష్ణా జలాల సమస్యను పరిష్కరించి ఈ ప్రాంతంలో నివసిస్తున్న కిడ్నీ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేయడం జరిగిందని, అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో గురువారం ఉదయం 10 గంటలకు ఎ.కొండూరు అడ్డరోడ్డు నుండి వందలాదిమంది మహిళలతో, ఖాళీ బిందెలతో నీటి సత్యాగ్రహ యాత్రను ప్రారంభించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ముట్టడికి సన్నాహాలు చేస్తున్నట్లు శ్రీనివాసరావు బుధవారం చరవాణి ద్వారా మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

బయోగ్యాస్ ప్లాంట్, గోల్డ్ క్లస్టర్‌తో ఉపాధి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : బయోగ్యాస్ ప్లాంట్, గోల్డ్ క్లస్టర్‌తో సుస్థిర ఉపాధి లభించటంతో పాటు మంచి ఆధాయ అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. రాష్ట్ర సచివాలయం నుంచి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పరిశ్రమలకు చేసిన శంఖుస్తాపన, ప్రారంభోత్సవాల్లో స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో ఏర్పాటు చేయనున్న రిలయన్‌సస బయో ఎనర్జీ-సీబీజీ ప్లాంట్‌కు శంఖుస్తాపన, జగ్గయ్యపేటలో కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలు, స్పెషల్ పర్పస్ వెహికల్ నిధులు రూ.8కోట్లుతో ఏర్పాటు చేసిన గోల్డ్ క్లస్టర్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిలయన్స్ బయో ఎనర్జీ-సీబీజీ ప్లాంట్ ద్వారా వ్యవసాయ వ్యర్థాల నుంచి బయోగ్యాస్, సేంద్రీయ ఎరువుల ఉత్పత్తి జరుగుతుందని, దీంతో రైతులకు మేలు జరగడమే కాకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా స్తానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడాతాయన్నారు. గెల్డ్ క్లస్టర్ ద్వారా స్వర్ణకారులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సరికొత్త డిజన్లలో ఆభరణాల తయారీకి వీలవుతుందన్నారు. కామన్ ఫెసిలిటీ కేంద్రంలో మౌల్డింగ్ కమ్ 3డీ లేజర్ హాల్ మార్కింగ్ సెంటర్ వంటివి ఉంటాయని తెలిపారు. ఆధునిక యంత్ర సామాగ్రి, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండటం వల్ల పెద్ద సంస్థల నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకునేందుకు వీలవుతుందని, నియోజకవర్గంలో 800 సూక్ష్మ, చిన్న యూనిట్లుకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 1500 మందికి ఉపాది లభిస్తుందని, సూక్ష్మ, చిన్న పరిశ్రమల ఉత్పాతకత, పోటీతత్వాన్ని పెంచే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ మేనేజర్ శ్రీచరణ్, ఏఎం వెంకటేష్, చిట్టిబాబు, విశ్వరూప్ గోల్డ్ స్మిత్ ఫౌండేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, నాగరాజు, కార్పొరేటర్ పుణ్యశీల పాల్గొన్నారు.

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఏ.కొండూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు 16వ తేదీన గ్రామీణబంద్ పాటించాలని రైతులు, కౌలు రైతులు, గ్రామీణ ప్రాంత కష్టజీవులు పాల్గొని జయప్రదం చేయాలని కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లాప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ కోరారు. బంద్‌ను జయప్రదం చేయాలని బుధవారం మండలంలో కరపత్రాల ద్వారా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించాలని స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. భూహక్కు చట్టాన్ని ఉపసంహరించుకోవాలని రైతుల ప్రయోజనాలు కనుగుణంగా సమగ్ర పంటల బీమా పథకం పెట్టాలని సాగులో ఉన్న కౌలు రైతులకు నష్టపరిహారం బీమా సౌకర్యం ఇవ్వాలని రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ పంటల బీమా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణాలు మాఫీ చేసి కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం చేయాలని స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని ఉపాధి హామీ పథకానికి 2 లక్షల కోట్లు కేటాయించి 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని రెండు పూటలా పని కల్పించాలని, ఆన్‌లైన్ మాస్టర్ రద్దు చేయాలని ఆహార భద్రత చట్టం పటిష్ట పరచాలని ఈ డిమాండ్ల సాధన కోసం 16వ తేదిన జరగబోయే గ్రామీణ బంద్‌ను, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు ముచ్చింతల వెంకటేశ్వరరావు ధరావత్ చిన్న, చిట్టెమ్మ, దయ్యాల సుజిని, బి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన పనులు సామినేని పరిశీలన

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ఉద్యానవన పనులను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్ సామినేని ఉదయభాను విమల ఉద్యానవనం పనులను బుధవారం పరిశీలించారు. ఉదయభాను మాట్లాడుతూ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి రవికుమార్ దంపతులు పట్టుదలతో, ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా లెక్కచేయకుండా పార్క్ నిర్మాణపు పనులుపూర్తిచేస్తుండటం అభినందనీయమని అన్నారు. అత్యంత పెద్దదైన 20వేల జనాభా గల పెనుగంచిప్రోలు గ్రామంలో ఈ పార్క్ నిర్మాణం ఒక తలమానికమని అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా ఒక పార్కు కూడా నిర్మించకపోవడం విచారకరమని, ఆ లోటు పద్మ కుమారి గెలుపుతో సుసాధ్యమయ్యిందని అభిప్రాయపడ్డారు. చెరువుపై గ్రాస్ వేసి పచ్చదనం పులకించే విధంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ పద్మ కుమార్ కి వేల్పుల రవికుమార్ కు ఉదయభాను సూచించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ అత్యంత పరిశుభ్రవంతమైనటువంటి గ్రామంగా తీర్చిదిద్దినందుకు సర్పంచ్ ని చూసి గర్విస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో సామినేని ఉదయభాను వెంట గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ వేల్పుల రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు కనకపూడి భాస్కరరావు.తిరుపతమ్మ దేవస్థానం బోర్డు సభ్యులు బెజవాడ శ్రీనివాసరావు. కాకాని అలేఖ్య వై సిపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాతా, శిశు సంరక్షణలో మెరుగైన ఫలితాలు

ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్

విశాలాంధ్ర-విజయవాడ: మాతా, శిశు సంరక్షణలో ఆంధ్రప్రదేశ్ మెరుగైన ఫలితాల్ని సాధించిందని ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ జె.నివాస్ అన్నారు. విజయవాడ హెూటల్ మురళీ ఫార్చ్యూన్ లో బుధవారం ఏపీ నేషనల్ హెల్త్ మిషన్, నూరా హెల్త్ సంయుక్తంగా 'కేర్ కంపేనియన్ ప్రోగ్రాం' పేరిట నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని నివాస్ ప్రారంభించారు. జిల్లాకు నలుగురు చొప్పున 26 జిల్లాల వైద్య అధికారులకు రెండు రోజుల పాటు మాస్టర్ ట్రయినర్లుగా శిక్షణ ఇస్తారు. ఇందుకు సంబంధించి ఐదు అంశాలపై రూపొందించిన ఫ్లిప్ చార్టుల్ని ఈ సందర్భంగా నివాస్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో మౌలిక వసతుల కల్పన, సమగ్ర శిక్షణ విషయంలో ఏపీ ముందంజలో ఉందన్నారు. అదే విధంగా మాతా శిశు ఆరోగ్య పరిరక్షణలో కూడా ఆంధ్ర ప్రదేశ్ ముందు నిలిచిందన్నారు. రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన వైద్యాధికారులు క్షేత్ర స్థాయిలో సిహెచ్వోలు/ఏఎన్ ఎంలకు ఉపయోగపడేలా జిల్లా స్థాయిలో శిక్షణివ్వాలని నివాస్ సూచించారు. గర్భిణిలు ప్రసవానికి ముందు, తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాంక్రమిక వ్యాధులు, చంటి పిల్లలు, కిషోర బాలికల ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై ఈ శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుని క్షేత్రస్థాయిలో మెరుగైన ఫలితాల్ని సాధించాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది చిత్తశుద్ధితో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయి శిక్షణా (మాస్టర్ ట్రైనర్స్) వైద్య అధికారుల కోసం రాష్ట్ర స్థాయి శిక్షణతో వైద్య అధికారులు అన్ని జిల్లాల్లోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌లకు (సిహెచ్ ఓలు) శిక్షణనిచ్చి, కార్యక్రమం విశిష్టతను తెలియజేయాలనీ , ఆ దిశగా వారిని ప్రేరేపించి తగిన అవగాహన కల్పించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ దుప్పల వెంకట రవికిరణ్, నూరా హెల్త్ మెడికల్ డైరెక్టర్ (బెంగళూరు) డాక్టర్ సుదీప్, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ తన్మయ్, ట్రయినింగ్ లీడ్ డాక్టర్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ శ్రీచైతన్య విజయ ఢంకా





విశాలాంధ్ర-విజయవాడ: ఎన్‌టీఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్- 2024 మొదటి విడత ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. ఏలూరు రోడ్ లోని శ్రీచైతన్య కళాశాల రవీంద్రనాథ్ ఠాగూర్ భవన్ లో చదువుచున్న పరిశా వర్షిణి (హాల్ టికెట్ నెం: 240310985721) అనే విద్యార్థిని 97.2 శాతంతో ఘనవిజయం సాధించింది. ఈ సందర్భంగా వర్షిణిని కళాశాల యాజమాన్యం, ఏజీఎం కిరణ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డీన్ జి. హరిబాబు , ప్రిన్సిపాల్ ఎన్. గోకర్ణేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ ఎన్.నీలిమ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆటో బోల్తా -ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-కంచికచర్ల, నందిగామ: నందిగామ మండలం ఐతవరం గ్రామ జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు, సేకరించిన సమాచారం మేరకు కంచికచర్ల మండలం మోగులూరు గ్రామానికి చెందిన డి రామకృష్ణ, ఏ నరేంద్రలు ఆటో లో స్వగ్రామం నుండి చందర్లపాడు మండలం మొనగాలపల్లి గ్రామానికి వచ్చే క్రమంలో ఐతవరం వద్ద మోటార్ సైకిల్ అడ్డురావడంతో ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టింది ఈ ఘటనలో గాయాలైన క్షతగాత్రులను నందిగామ ప్రభుత్వాసుపత్రి తరలించారు, సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దుర్గగుడి నిత్యాన్నదానానికి రూ.10లక్షలు విరాళం

విశాలాంధ్ర-విజయవాడ(ఒన్‌టౌన్): దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ప్రతిరోజూ జరిగే నిత్య అన్నదానం పథకానికి విజయవాడకు చెందిన కె రత్నాకర్ రావు, లక్ష్మి వారి కుటుంబసభ్యులు రాష్ట్ర దేవాదాయ శాఖ కొట్టు సత్యనారాయణ చేతుల మీదుగా బుధవారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. మంత్రితో పాటు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, ఏఈఓ లు ఉన్నారు. దాతకు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించి వేదాశీర్వచనం కల్పించారు. మంత్రి అమ్మవారి ప్రసాదాన్ని, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

వీరభద్రరావు 'అందరి బంధువయా'

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : అంతర్జాతీయ ప్రేమికుల దినోత్సవం సందర్భంగా సువర్ణమణి రిథమ్స్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కౌతాపూర్ణానందం కళావేదికపై సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మారేపల్లి జోషి నేతృత్వంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ లో సీనియర్ ఫోర్ మన్ గా బాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ చేసిన బేతాళ వెంకట వీరభద్రరావుకు అందరి బంధువయ బిరుదు ప్రదానంతో ఘన సత్కారం జరిగింది. మంచి వ్యక్తిత్వం, వక్తృత్వం, కర్తృత్వం, మిత్రత్వం, దాతృత్వంతో కూడిన మంచితనానికి నిలువెత్తు రూపం, అజాతశత్రువు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంస్కృతిక సామాజిక సేవా సంఘం కోశాధికారి బివి వీరభద్రరావును సత్కరించుకోవటం ఎంతో సముచితమని అతిథులు అన్నారు. కుల మతాలకతీతంగా అందించే ఆయన సేవలు మంచి మనసుకు, సేవలకు మతంతో పనిలేదని చాటిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన మనీషి బివివి అని అన్నారు. అతిథులుగా ఎం వెంకటపతి, డేవిడ్ రాజు, జ్ఞాన కిషోర్, శ్రీనివాసరావు, జయప్రభు, ప్రిన్స్, మాంతి రమణారావు తదితర బివివి స్నేహితులు, అభిమానులు పూలదండలతో ముంచెత్తి దుశ్శాలువాలతో గౌరవించి వారి ప్రేమను చాటుకున్నారు. వీరభద్రరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు అందించిన సంస్కారమే మీ వాడిగా గుర్తింపు పొందేట్లు చేసిందన్నారు.

మంత్ర ముగ్ధులను చేసిన చిత్ర గీతాలాపన

ఇదే వేదికపై చంద్రమోహన్ నటించిన చిత్రాలలోని పాటలతో జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేస్తూ సాగింది. గాయనీ గాయకులుగా చందన సురేష్, అమలారాణి, కృష్ణ సింధు, సయ్యద్ రేష్మ, మారేపల్లి జోషి, డేవిడ్ రాజు, జయప్రభు, ఒమ్మి రమాశంకర్, రవికుమార్, ఉమా మహేశ్ లు బాబా సాయిబాబా, ఝుమ్మంది నాదం, రా దిగిరా భువి నుంచి దివికి దిగిరా, సీతాలు సింగారం, మేడంటే మేడా కాదు, మావిచిగురు తినగానే, అందానికి అందం ఈ పుత్తడి బొమ్మ, కోరికలే గుర్రాలైతే, పక్కింటి అమ్మాయి వంటి ఇత్యాది పాటలను ఆహూతుల హృదయాలను ఉల్లాసపరుస్తూ పాడి వినిపించారు. పర్యవేక్షణ జోషి చేయగా నిర్వహణ డేవిడ్ రాజు, తదితరులు చేశారు.

దామోదరం సంజీవయ్య జయంతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఆంధ్రరాష్ట్ర మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య 103 జయంతిని ఎన్టీఆర్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా జరిపారు. సంజీవయ్య చిత్రపటానికి లా అండ్ అర్డర్ డీసీపీ కృష్ణకాంత్ పాటిల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్నేయ్య, సుంకులమ్మ దంపతులకు సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14వతేదీన కర్నూల్ జిల్లా కల్లురూ మండలం పెద్దపాడుగ్రామంలో జన్మించారన్నారు. తెలుగు, ఇంగ్లీష్ ధారళంగా, మనోరంజకంగా వక్తగా ఆయన పేరుపొందారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో అనేక మార్లు మంత్రిగా, చిన్న వయస్సులోనే ఆంధ్రరాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా ఆయనకే దక్కిందన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కృష్ణమూర్తి నాయుడు, కె.స్రవంతి రాయ్, తదితరలు పాల్గొన్నారు.

లాటరీద్వారా పిట్టలపై కూర్చునే వారి ఎంపిక

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో వార్షిక కళ్యాణ మహెూత్సవంలో పీటలపై కూర్చోనుటకుగాను ఆలయ చైర్మన్ జంగాల. శ్రీనివాస ర రావు. ఆలయ కార్య నిర్వహణ అధికారి కె. రమేష్ నాయు డు.పాలక మండలి సభ్యులు.మరియు గ్రామస్తులు సమక్షంలో లాటరీ ద్వారా గోపయ్య స్వామి. వంశీకులు కాకాని వంశీకుల నుండి కాకాని కృష్ణమూర్తి సన్నాఫ్ వెంకటప్పయ్య.తిరుపతమ్మ అమ్మ వారి వంశీకులు కొల్లా వంశీకుల నుండి కొల్లా రఘురామయ్య సన్నాఫ్ రామయ్య గార్లు ఎంపిక అయిన్నట్లు ఈ ఓ కె. రమేష్ నాయు డు. చైర్మన్. జె. శ్రీనివాసరరావు లు మీడియా వారికి తెలిపారు.

తిరుపతమ్మ కళ్యాణ తలంబ్రాలు సిద్ధం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి వార్షిక కళ్యాణ మహెూత్సవంఈ నెల 23 నుండి జరుగనున్నది. ఈ సందర్భంగా ముత్తయిదులచే తలంబ్రాలు కలుపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్. జె. శ్రీనివాసరరావు. ఆలయ కార్య నిర్వహణ అధికారి మరియు డిప్యూటీ కలెక్టర్ కె రమేష్ నాయుడు ఆలయ సిబ్బంది ముత్తా ఐ దులు.పాల్గొన్నారు.

ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఎ.కొండూరు : ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఏపీ జేఏసీ పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రమైన ఎ.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉద్యోగ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విధులకు హాజరైన ఎ.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఏపీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ తిరువూరు తాలూకా యూనిట్ ఏపీ ఎన్ జి ఓ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం. బాలమురళీ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

మండల పరిషత్తుపై విచారణకు వినతి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలపరిషత్తులో నిధుల దుర్వినియోగం తదితర పలు విషయాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని విస్సన్నపేటకు చెందిన కొందరు కలెక్టర్, జడ్పీ సీఈవోలకు వినతిపత్రాలు పంపారు. ఈ వినతిపత్రాలు 'విశాలాంధ్ర' పత్రికలో ఈనెల 11వ తేదీన 'మండలపరిషత్తులో నిధుల దుర్వినియోగం' అనే కథనం కాపీని జతపరిచి పంపారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న కొందరు స్థానికులైన ఉద్యోగులు తమ రాజకీయ అండతో కొంతకాలం అధికారికంగా, మరికొంతకాలం అనధికారికంగా ఏళ్ల తరబడి ఇక్కడే తిష్టవేసి, అవినీతికి పాల్పడుతున్నారని తెలిపారు. ఇక్కడ విధులు నిర్వర్తించే అధికారులను సైతం మభ్యపెట్టి తమ చేతివాటం యధేచ్ఛగా కొనసాగిస్తున్నట్లు ఆరోపించారు. 2019వ సంవత్సరం నుంచి మండలపరిషత్తు సాధారణ నిధులు, 15వ ఆర్థికసంఘం నిధులు, చేతిపంపుల మరమ్మత్తులకు సంబంధించిన నిధుల ఖర్చులపై విచారణ చేస్తే ఎంతమొత్తం గల్లంతైందనే విషయం బహిర్గతమవుతుందని వారు పేర్కొంటూ సమగ్ర విచారణ చేయాలని వినతిపత్రాలు పంపారు.

CHANGE OF NAME

I YASIN ARAFAT SHAIK (Old Name) S/o. KARIMULLA SHAIK, D.No. 74-6/2-3/5, Flat No. 401, Gottipati Brahmaiah Street, Ayyappa Nagar, Vijayawada-520007, NTR District, AP. I have Changed my name as YASIN ARAFATH SHAIK (New Name), S/o. KARIMULLA SHAIK, Hereafter my name is Known as YASIN ARAFATH SHAIK (New Name), S/o. KARIMULLA SHAIK for all purposes.

BAJAJ FINSERV

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్ : 3వ అంతస్తు, బజాజ్ ఫిన్‌సర్వ్ ఆఫ్ పూనె-అహ్మద్‌నగర్ రోడ్డు, విమన్ నగర్, పూనె-411014

బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, డోర్ నం.32-9-17, మధు మహాలక్ష్మి చాంబర్స్, జమ్మిచెట్టు దగ్గర, మొగల్రాజపురం, విజయవాడ-520010

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

ఎం/ఎస్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకం దారు ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/సహరుణగ్రహీత(లు) బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి నుంచి హామీగా పెట్టిన ఆస్తిపై హోమ్ లోన్(లు)/లోన్(లు) కొరకు తీసుకున్న అసలు మొత్తం అలాగే దానిపై వడ్డీ, వ్యయం చేసిన ఇతర చార్జీలను తిరిగి చెల్లించటంలో విఫలమైన పర్యావసానంగా వారి రుణం(లు) ఫిబ్రవరి-01, 2020న నిరర్థక ఆస్తులుగా (ఎన్‌పీఏలుగా) మారిపోయినవి. అందుకనుగుణంగా సెక్యూరిటైజేషన్ అండ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) మరియు దాని నిబంధనల క్రింద చివరిగా తెలిసిన వారి చిరునామాలకు నోటీసు (లు) పంపడమైనది. అయితే సదరు నోటీసులు అందజేయబడక తిరిగి పంపబడినవి. కనుక ఎప్పటికప్పుడు రుణ సౌకర్యాల కింద వినియోగించుకున్న బకాయిలను చెల్లించవలసిందిగా ఈ ప్రచురణ నోటీసు ద్వారా సదరు రుణగ్రహీత (లు)/సహరుణగ్రహీత(లు)కు ఇందు మూలముగా తెలియజేయడమైనది.

లోన్ ఎకౌంట్ నం./రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) యొక్క పేరు	హామీగాపెట్టిన/తాకట్టు/స్థిర ఆస్తి/ నిర్బంధం విధించే ఆస్తి వివరాలు	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం
బ్రాంచ్: విజయవాడ, లోన్‌ఎకౌంట్ నెం:పి409పిఎల్3171921,రుణగ్రహీతలు:/సహ-రుణగ్రహీతలు: 1. సీతేపల్లి వెంకటరమణ తండ్రి కుటుంబయ్య సీతేపల్లి చిరునామా: 11-63-41 బ్రాహ్మణ వీధి, మాజేటి ప్రహ్లాదరావు కళ్యాణ మండపం దగ్గర, మల్లికార్జున పెట్ విజయవాడ (అర్బన్) కృష్ణ, విజయవాడ, ఏపి520001 మరియు 11-63-41, బ్రాహ్మణ వీధి, మాజేటి ప్రహ్లాదరావు కళ్యాణ మండపం దగ్గర, మల్లికార్జున పేట, విజయవాడ (అర్బన్) కృష్ణ, విజయవాడ, ఏపి-520001 వద్ద కూడా. 2. సీతేపల్లి అభిషేక్ తండ్రి వెంకట రమణ, చిరునామా-11-63-41, బ్రాహ్మణ వీధి, మాజేటి ప్రహ్లాదరావు కళ్యాణ మండపం దగ్గర, మల్లికార్జున పేట, విజయవాడ (అర్బన్) కృష్ణ, విజయవాడ, ఏపి-520001.	ఆంధ్రప్రదేశ్, విజయవాడ-520001, మల్లికార్జునపేట, మాజేటి ప్రహ్లాదరావు కళ్యాణమండపం దగ్గర, బ్రాహ్మిన్ వీధి, డి.నం: 11-63-41 వద్ద ఉన్న ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: సీతంపల్లి కుటుంబయ్య స్థలం, పడమర: బ్రాహ్మణ వీధి రోడ్డు, ఉత్తరం: ఉమ్మడి దారి, దక్షిణం: మున్సిపల్ సందు.	19.01.2024 రూ. 30,25,058/- (ముప్పై లక్షల ఇరవై ఐదు వేల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే)

అందజేయబడని నోటీసు(లు)కు ప్రత్యామ్నాయంగా ఈ చర్య తీసుకోబడుచున్నది. ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోగా పైన డిమాండు చేయబడిన బకాయి మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీతో చెల్లించవలసిందిగా పైన ప్రస్తావించబడిన రుణగ్రహీత (లు)/సహరుణగ్రహీత(లు)/హామీదారు(లు) లకు సూచించడమైనది. మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే (బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి అందుబాటులో ఉన్న ఇతర పరిష్కార హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా) సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా పెట్టిన ఆస్తి స్వాధీనం చేసుకునేందుకు తదుపరి చర్యలు తీసుకోబడతాయి. పైన ప్రస్తావించబడిన ఆస్తులపై బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జి కలిగియున్నందున పైన పేర్కొన్న వ్యక్తులు ఎటువంటి అన్యాక్రాంతాలకు, థర్డ్‌పార్టీ ప్రయోజనాన్ని సృష్టించడానికి ప్రయత్నించరాదని కూడా ఇందుమూలముగా సూచించడమైనది.

తేది : 15-02-2024, ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి, ఎం/ఎస్. బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

జెఇఇ-మెయిన్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన 'శారద విద్యా సంస్థలు'

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్: జెఇఇ-మెయిన్ - 2024 ప్రవేశ పరీక్ష ఫలితాలలో మొఘల్రాజపురంలోని శారద విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారని విద్యా సంస్థల ఛైర్మన్ డా? వై రమేష్ బాబు తెలిపారు. జాతీయస్థాయిలో వి.మహేష్ (99), పి.అస్మిత (99), కె. నాగ రాహుల్ ధృవ (98.15), ఎ. సంపత్ (97.84), 2. సంజయ్ చౌదరి (94.70), 3. కే ఉజ్వల్ (94.57) సాధించారన్నారు. తమ విద్యాసంస్థలకు చెందిన 650 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా సుమారు 350 మందికి పైగా విద్యార్థులు మంచి పర్సంటైల్స్ సాధించారన్నారు. ఇంత తక్కువ మంది విద్యార్థులతో ఇంత మంచి ఫలితాలు సాధించడం చాలా ఆనందముగా ఉందని, అధ్యాపకులను, విద్యార్థులను విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై. శారదాదేవి అభినందించారు. ఒత్తిడి లేని, విలువలతో కూడిన విద్య, విద్యార్థుల క్రమశిక్షణ, అధ్యాపకుల సలహాలు, సూచనలు, ప్రశాంత వాతావరణం, ఆన్లైన్ పరీక్షా ప్రణాళిక విద్యార్థులకు ఎంతో అనుకూలించిదని కళాశాలల అడ్వైజర్ ఇ.యస్.ఆర్.కె ప్రసాద్ తెలియజేశారు. ఈ విధంగా ఫలితాలను సాధించడానికి విద్యార్థుల పట్ల మేనేజ్మెంట్ చూపిన వ్యక్తిగత శ్రద్ధ, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందని కళాశాలల జి.యమ్ జి.వి.రావు తెలియజేశారు.

జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా గదర్ 2

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించిన గదర్2ని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా తెలుగులో ప్రసారం చేయనుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమోషనల్ఎంటర్టైనర్ గదర్ 2, ఈ నెల 18 వ తేది సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో వినియోగదారులకు అందుబాటులో ఉంటుందన్నారు. అనిల్ శర్మ దర్శకత్వంలో 2001లో వచ్చిన బ్లాక్ బస్టర్ గదర్, ఏక్ ప్రేమ్ కథ'కు సీక్వెల్గా ఈ సినిమా తెరకెక్కిందన్నారు. బాలీవుడ్ స్టార్యాక్టర్స్ సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ నటించిన ఈ చిత్రం 1971 ఇండో-పాకిస్థాన్ యుద్ధంలో తారా సింగ్ (సన్నీ డియోల్)ప్రయాణమే ప్రధాన ఇతివృత్తంగా తెరకెక్కిందని వివారించారు. జైలులో ఉన్న తన కుమారుడు చరణ్జీత్సింగ్ (ఉత్కర్ష్ శర్మ) ను రక్షించడానికి పాకిస్థాన్ నుంచి తిరిగివచ్చిన తారా సింగ్ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడనేది ఈ సినిమా కథన్నారు. థియేట్రికల్ రిలీజ్సక్సెస్ తర్వాత 18న సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్న 'గదర్ 2' ప్రేక్షకులకు అదిరిపోయే వినోదాన్ని పంచడానికి సిద్ధమైందన్నారు. తెలుగు ప్రీమియర్గా ప్రసారం కానున్నబాలీవుడ్ బ్లాక్ బస్టర్ సినిమా గదర్ 2ని జీ తెలుగు వేదికగా ఈ వారాంతంలో వీక్షకులందరూ మిస్సవకుండా వీక్షించాలన్నారు.

విజయవాడలో ఎంఎస్ఎంఈ రంగాన్ని విప్లవాత్మకంగా మారుస్తున్న జస్ట్‌డయల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎంఎస్ఎంఈలకు సాధికారత కల్పించాలనే తమ నిబద్ధతతో ముందుకువెళ్తోన్న జస్ట్‌డయల్, విజయవాడలో స్థానిక వ్యాపారాల వృద్ధి, విజయాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. వ్యాపారాలు తమ ఆన్‌లైన్ కార్యకలాపాలను మెరుగుపరచుకోవడానికి, సంభావ్య కస్టమర్‌లతో కనెక్ట్ కావడానికి శక్తివంతమైన వేదికను అందించడం ద్వారా, నగరం యొక్క అభివృద్ధి చెందుతున్న వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో జస్ట్‌డయల్ ప్లాట్‌ఫారమ్ కీలక పాత్ర పోషిస్తోంది.

మార్కెట్లోకి సెన్సోడైన్ కంప్లీట్ ప్రొటెక్షన్ ప్లస్ మౌత్‌వాష్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : హౌస్ ఆఫ్ హలియన్ నుంచి ప్రముఖ ఓరల్ కేర్ బ్రాండ్ సెన్సోడైన్ తన తాజా ఆవిష్కరణ సెన్సోడైన్ కంప్లీట్ ప్రొటెక్షన్ ప్లస్ మౌత్‌వాష్‌ను వినియోగదారులకు పరిచయం చేస్తోంది. సెన్సిటివిటీ దంతాలు ఉన్న వ్యక్తుల కోసం రూపొందించిన టూత్‌పేస్ట్, బ్రష్‌ల శ్రేణిలో, కొత్త మౌత్‌వాష్ పరిచయం చేయడం సెన్సోడైన్ విశ్వసనీయ సైన్స్‌ను, సరికొత్త, ఉత్తేజకరమైన ఫార్మాట్‌లో అందిస్తుంది. మౌత్ వాష్ రోజువారీ బ్రషింగ్ రొటీన్‌ను పూర్తి చేసేందుకు రూపొందించగా, నోటి సంరక్షణకు అదనపు రక్షణ పొరను జోడిస్తుంది. ఆల్కహాల్ లేని ఫార్ములేషన్‌తో, ఇది దంతాల సున్నితత్వం, ఎనామెల్ పొర పాడు కాకుండా, బలమైన దంతాలను కాపాడేలా రక్షణను అందిస్తుంది. దీనిలోని ఫ్లోరైడ్ కావిటీస్‌తో పోరాడటానికి సహాయపడుతుంది. రిఫ్రెష్ కూల్ పుదీనా రుచి ఎటువంటి బర్నింగ్ సెన్సేషన్ లేకుండా తాజాదనాన్ని అందిస్తుంది.

మాస్క్ ధరించి సెల్‌ఫోన్ స్నాచింగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మాస్క్ ధరించి సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఘటన బుధవారం విజయవాడ భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన బీలాల్ మోహీనుద్దీన్ హైదరాబాద్ నుంచి విజయవాడ గొల్లపూడి బస్సులో వచ్చారు. బస్సు దిగి తన సెల్‌ఫోన్‌లో మాట్లాడుతుండంగా గుర్తుతెలియని ముగ్గురు యువకులు మాస్క్ ధరించి సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడ్డాడు. ఈమేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వైసీపీ నేత కరీం మృతి

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్, వైసీపీ సీనియర్ నాయకులు అబ్దుల్ కరీం (66) మృతి చెందారు. కొంతకాలంగా గుండె సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతున్న కరీం బుధవారం ఉదయం కబేళా రోడ్డులోని తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్, వైసీపీ మైనారిటీ నాయకుడు అబ్దుల్ కరీం మృతి వైసీపీకి తీరని లోటని అవనిగడ్డ ఎమ్మెల్యే, మచిలీపట్టణం పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ సింహాద్రి రమేష్ బాబు అన్నారు. బుధవారం చల్లపల్లి రాధా నగరులో కరీం భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే సందర్శించి నివాళులు అర్పించారు. కరీం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కరీం మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు. ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచులు పైడిపాముల కృష్ణకుమారి, వల్లూరి ఉమా, యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్, కొల్లూరు కోటేశ్వరరావు, కళ్ళేపల్లి లక్ష్మి , నడకుదుటి ఆదిలక్ష్మి, తోట శ్రీనివాసరావు, మాతంగి రమ్య, గురిపర్తి సురేష్, పిఎసిఎస్ ల చైర్ పర్సన్ లు, చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, టిడిపి నాయకులు సజ్జా చలపతి, షేక్ నబీ గోరి, జనసేన జిల్లా నాయకులు ఉస్మాన్ షరీఫ్, వైసీపీ, మండల అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ (నాని), ఎంపీటీసీ మోపిదేవి ద్వారకానాథ్, పార్టీ నాయకులు సయ్యద్ జహీర్, అబ్దుల్ కమాల్, అబ్దుల్ అర్షద్, అల్లంశెట్టి చలం, పరుచూరి వెంకన్నబాబు, కోట అంజియ్య, యడ్ల జగదీష్, సయ్యద్ రఫీ, జుజ్జువరపు భాగ్యారావు నివాళులు అర్పించారు.

108 సార్లు శ్రీ లక్ష్మీ అష్టోత్తర పారాయణం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం దాదాపు 200 మంది మహిళలు 108 పర్యాయములు శ్రీ లక్ష్మీ అష్టోత్తర పారాయణ భక్తి ప్రపత్తులతో చేశారు. తదుపరి విష్ణు సహస్రనామ పారాయణ కూడా చేశారు. ముత్యాలంపాడు శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో విష్ణు సహస్రనామ పారాయణ మండలి వ్యవస్థాపకులు, కన్వీనర్ మందలపర్తి సత్యశ్రీహరి నేతృత్వంలో పురుషులు, స్త్రీలు సాంప్రదాయ దుస్తులు ధరించి నాలుగు గంటల పాటు పారాయణ చేశారు. అనంతరం పారాయణ చేసిన భక్తజనులకు క్షీరన్న ప్రసాదం అందచేసి అన్న ప్రసాదాన్ని అందించారు.

ట్రైసైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొల్లా రామకృష్ణ సౌజన్యంతో వికలాంగు డ కు ట్రై సైకిల్ బుధవారం పంపిణీ చేశారు. నూతలపాటి కన్వెన్షన్ హాల్లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలోపెనుగంచిప్రోలు మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన రాచకొండ రోశయ్య కు సుమారు 15 వేల రూపాయలు విలువ గల ట్రై సైకిల్ ను తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ నూతలపాటి చెన్నకేశవ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి సైదులు, రాపూరి నాగేశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు

వ్యవస్థను కాపాడండి : మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : చేతులెత్తి వేడుకుంటున్నా...... దయచేసి వ్యవస్థను కాపాడండి అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగు యువత ఆధ్వర్యంలో తలపెట్టిన అడుగుదాం ఆంధ్రా కార్యక్రమం గోడపత్రికను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో పాలనా రంగం పూర్తిగా విలువలు కోల్పోయి రాష్ట్రం అదోగతి పాలయ్యిందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేక పరిశ్రమలు రాక అన్ని రంగాల్లో తీవ్రంగా నష్టపోయిందని ముఖ్యంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుంగా యువతను పూర్తిగా నిర్వీర్యామం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వంతో పోరాడితే తప్ప సాధించలేమని ప్రతి ఒక్కరూ రోడ్డుపైకి వస్తున్నారని ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్‌వాడీ ఉద్యోగులు, డిఎస్‌సి అభ్యర్థులను ఉదాహరణగా చెప్పారు. మోగా డిఎస్‌సి ప్రకటిస్తామని హామీలు ఇచ్చి, దగా డిఎస్‌సీ ప్రకటించి నిరుద్యోగులను మోసం చేసి, ప్రశ్నించిన వారిపై వ్యవస్థను ఉపయోగించి వారి గొంతు నొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో పాలన వ్యవస్థలు తమ విలువలను కోల్పోయాయని, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్ అధికారులు స్వేచ్ఛగా తమ పాలన కొనసాగించలేక బానిసలుగా బ్రతుకుతున్నారని, దేశంలో అత్యుత్తమ ప్రమాణాలు కల ఐ.ఎ.ఎస్.ఐ.పి.ఎస్ వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లా కలెక్టర్ రాజబాబు నిజాయితీ గల కలెక్టర్ అయితే శ్రీకాకుళం, పాపవినాశనం గ్రామాల్లో జరిగే అక్రమ ఇసుక త్రవ్వకాలపై విచారణ జరపాలని మండలి డిమాండ్ చేశారు. శ్రీకాకుళం గ్రామస్తులు ఎన్ని సార్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా మంగళవారం తోటవల్లూరు వెళ్ళి అక్కడ ఇసుక అక్రమ రవాణా జరగడం లేదని ఎస్.ఇ.టి రిపోర్టులో రాయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. తోట్లవలూరు వెళ్ళిన కలెక్టర్‌కు పక్కనే ఉన్న శ్రీకాకుళం, పాపవినాశనం వద్ద విచ్చలవిడిగా తోలుతున్న ఇసుక కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు నిజాయితీ గల, నిబద్ధత గల అధికారి అయితే ఈ రోజు అయిన శ్రీకాకుళం, పాపవినాశనం క్వారీలను సందర్శించి అక్కడ జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేయాలని ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్ వ్యవస్థల గౌరవాన్ని కాపాడాలని చేతులెత్తి వేడుకుంటున్నారన్నారు.

అడుగుదాం ఆంధ్రా పోస్టర్ ఆవిష్కరణ :

జిల్లా తెలుగు యువత ఆధ్వర్యంలో జరగబోయే అడుగుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా తెలుగు యువత అధ్యక్షులు దండమూడి చౌదరి పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో మండలి బుద్ద ప్రసాద్ చేతుల మీదుగా అడుగుదాం ఆంధ్రా గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దండమూడి చౌదరి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధాలను వ్యతిరేకిస్తూ జిల్లా తెలుగు యువత ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25 వ తేదిన ఉయ్యూరులో బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఎం.పి కింజరాపు రాంమోహన్‌నాయుడు, మాజీ ఎం.పి కొనకళ్ళ నారాయణరావు, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో అమలుకు నోచుకోని అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత మోసం చేశారన్నారు. సి.పి.ఎస్ రద్దు, మద్యపానం నిషేదం, జాబ్ క్యాలెండర్ వంటి అనేక హామీలను ఇచ్చి వాటిని తుంగలో తొక్కారన్నారు. నేడు ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. జిల్లా తెలుగు యువత ఆధ్వర్యంలో ఉయ్యూరులో జరిగే అడుగుదాం ఆంధ్రా బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షులు ఎం ఆదినారాయణ, కార్యదర్శి కర్రా సుధాకర్, తెలుగు యువత నేతలు రావి రత్నగిరి, మద్దూరి కాంతారావు, కురాకుల ప్రసాద్, తాడికొండ చిన్న, మేడికొండ విజయ్,పి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు తండు గంగాధర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

చిరస్మరణీయులు దామోదరం సంజీవయ్య

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కేంద్ర మంత్రిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా దేశానికి, రాష్ట్రానికి సేవలందించిన స్వర్గీయ దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులని నగర పాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు అన్నారు. స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం చిరస్మరణీయులు దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రిగా, కేంద్ర ప్రభుత్వంలో అనేక శాఖల్లో మంత్రిగా పనిచేసిన ఘనత ఆయనదేనన్నారు. ఉన్నత విద్యావంతులైన ఆయన 1961లో విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బీ.శ్రీనివాసరావు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొని ఎనివాళులు అర్పించారు.

సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో..

దివంగత ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య రాష్ట్రానికి చేసిన సేవలు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సాంఘీక సంక్షేమ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సంందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య నిరాడంబరత, నిజాయితీ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. 38 ఏళ్ల చిన్న వయస్సులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లటమే ఆయనకు మనమిచ్చే ఘనమైన ఇవాళని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఐసీ జీఎం సుధాకర్, కలెక్టరేట్ ఏవో నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఠాగూర్ గ్రంథాలయాన్ని సందర్శించిన
బ్రిటిష్ కౌన్సిల్ ఆఫ్ లైబ్రరీస్ చెన్నై

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : ఠాగూర్ స్మారక గ్రంథాలయం ను చెన్నైలోని బ్రిటీష్ కౌన్సిల్ కు చెందిన లైబ్రరీస్ డైరెక్టర్ టి.విజయలక్ష్మి, విభాగాధిపతి మేఘా కక్కర్ తో కలిసి గ్రంథాలయాలు , పాఠశాలలను సందర్శించారు. ఇందులో భాగంగా ఠాగూర్ గ్రంథాలయం ను సందర్శించారు. ఈ సందర్భంగా పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు, పరిషత్ సభ్యులు మహేష్ ఠాగూర్ గ్రంథాలయం లోని ప్రతీ విభాగాన్ని చూపించి, బ్రిటీష్ కౌన్సిల్ వారికి వివరించారు. బ్రిటీష్ కౌన్సిల్ డైరెక్టర్ టి.విజయలక్ష్మి గ మాట్లాడుతూ ఈ ఠాగూర్ గ్రంథాలయం చాలా బాగున్నది అని పేర్కొన్నారు. పత్రికల విభాగం, పాత పత్రికల విభాగం, రిఫరెన్స్ విభాగం, ఇంటర్నెట్ విభాగం, స్టడీ లాబ్ మొదలగు అన్నీ విభాగాలను పరిశీలించి గ్రంథాలయ నిర్వహణను మెచ్చుకున్నారు. గ్రంథాలయాలు ఎంతో మంది పేద విద్యార్థులకు బాసటగా ఉన్నాయని తెలిపారు. పౌర గ్రంథాలయాలను డిజిటలైజేసన్ చేయటంతో పాటు , ఉచిత సాఫ్ట్ వేర్ పాలసీ పై పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు వారితో చర్చించారు. అలాగే పటమట బాలుర పాఠశాల ను సందర్శించారు. పాఠశాల లో సౌకర్యాలు నాడు నేడు, మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థులకు టాబ్స్ మొదలగు వాటి నీ బాగున్నాయి అని కొనియాడారు. బ్రిటీష్ కౌన్సిల్ సభ్యులకు విజయవాడలోని ఇంద్రకీలాద్రి అమ్మవారి గుడిని కూడా చూపించి అమ్మవారి దర్శనం చేయించినారు. ఈ కార్యక్రమం లో పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు యం.అర్.ప్రసన్న కుమార్ , డిప్యూటీ డైరెక్టర్ పీర్ అహ్మద్ , ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సభ్యులు జీను మహేష్, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ , కార్యదర్శి యం.వి.డి.టి.నగేష్ గ్రంథాలయ అధికారిణి కే.రమాదేవి పాల్గొన్నారు.

విమాన గోపురం పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-అవనిగడ్డ : పురాతన దేవాలయంగా వెలుగొందుతున్న లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయ ఆవరణలో గీతామందిరానికి విమాన గోపుర నిర్మాణ పనులను బుధవారం శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు, కెప్టెన్ లక్ష్మీ దంపతులు నిర్మాణ పనులను ప్రారంభించారు. మాఘపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఆలయ ధర్మకర్త వై శ్రీహరి బాబు చెప్పారు. ఈ సందర్భంగా పురోహితులు విశ్వ కేశన పూజ, భూమి పూజ నిర్వహించగా పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని శ్రీ విష్ణు సహస్ర నామ సోత్రం, లలిత సహస్ర నామ శోత్ర పారాయణాలు సామూహికంగా పటనం చేశారు. స్వామి వార్లను సింహాద్రి దంపతులు దర్శించుకోగా మంత్ర పుష్పం, తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన దేసు జగన్‌మోహన్‌రావు బిజెపి, బచ్చు వెంకట నాగ ప్రసాద్ జనసేన తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను ఆహ్వానించిన యాదవ సంఘం

విశాలాంధ్ర-గన్నవరం : సూరంపల్లి గ్రామం యాదవులపేటలో ఈ నెల 19వ తేదీన శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో జరగనున్న విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి శాసనసభ్యులు వల్లభనేని వంశీమోహన్ ఆహ్వానించిన ఆలయ నిర్మాణ కమిటీ, వైఎస్సార్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, పీఏసీఎస్ అధ్యక్షులు తుల్లిమిల్లి ఏడుకొండలు.

మధ్యంతర భృతి అమలుచేయాలి

ఏపీ జేఏసీ నాయకుల నిరసన

విశాలాంధ్ర-చల్లపల్లి : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కారం చేయాలని ఏపీ జేఏసీ నాయకులు తోట సుధాకరరావు, పివి. మాధవేంద్రరావులు డిమాండ్ చేశారు. ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణలో భాగంగా వివిధ రూపాల్లో నిరసనలు, ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తమ ఆందోళనలను తీవ్రతరం కాకముందే ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. మధ్యంతర భృతి 30శాతం తక్షణమే ప్రకటించి అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నేతలు ఘంటసాల కృష్ణమోహన్, నందం బాబూరావు, పి.రాంబాబు, వైఎస్ఆర్.ప్రసాద్, ఓగిరాల నాగమల్లేశ్వరరావు, కలతోటి సుధాకర్, ఎం. అమలేశ్వరరావు, ఉదయ్ ప్రభు తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండల పరిషత్ నిధులతో స్థానిక దళితవాడ సమీపంలోని స్మశానవాటిక ప్రహరీగోడ నిర్మాణపు పనులకు బుధవారం ప్రజాప్రతినిధులు, పెద్దలు భూమిపూజ చేశారు. మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం టైడ్ నిధులు రూ.15 లక్షలతో ప్రహరీ నిర్మించనున్నారు. ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, స్వచ్ఛ చల్లపల్లి రథసారధి డాక్టర్ డిఆర్కె.ప్రసాద్, గ్రామ ప్రముకులు సజ్జా చలపతిరావు, షేక్ నబీఘోరి, బళ్లా వాసు, వేముల హరికృష్ణ, వేముల శేషగిరిరావు, అబ్దుల్ కమాల్, పీఆర్ ఏఈ బొప్పన శ్రీనివాసరావు, ఈవో పివి. మాధవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదుకు రేపటితో గడువు పూర్తి

విశాలాంధ్ర- చల్లపల్లి : రైతులు రబీ పంట నమోదుకు వేలిముద్రలు వేయటానికి ఈనెల 16వ తేదీతో గడువు పూర్తికా కానున్నదని చల్లపల్లి మండల వ్యవసాయ అధికారిణి జి సాయి సింధు తెలిపారు. రైతులు తమ పొలం ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా రబీ సీజన్లో వేసిన పంట నమోదు వివరాలను ఈ కేవైసీ వేలిముద్ర లేదా ఓటిపి ద్వారా నమోదు చేయించాలన్నారు. రైతులు తమ ఆధార్ నెంబర్ తో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-చల్లపల్లి : నారాయణరావునగరులో జిఎస్సీ నిర్మాణ పనులకు సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఈవో పీ.మాధవేంద్రరావులు బుధవారం భూమి పూజ చేసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. నారాయణరావు నగర్లోని గురుకుల పాఠశాల నుంచి 90 మీటర్లు రహదారిని, అజిత్ కపిల్ ఇంటి నుంచి పంట పొలాల వరకు జిఎస్సీ రహదారి నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. నారాయణరావునగర్లో గాంధీ బొమ్మ సెంటర్ దగ్గర వెంట్రప్రగడ వెంకటలక్ష్మి ఇంటి నుంచి యద్దనపూడి సుబ్రహ్మణ్యం ఇంటి వరకు 23 మీటర్ల జిఎస్సీ రహదారి నిర్మాణం చేస్తున్నట్లు సర్పంచ్ చెప్పారు. ఈఓ మాధవేంద్రరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లకు మహర్దశ రానుందని ఇన్నాళ్లు మట్టిరోడ్లతో అవస్థలు పడిన నారాయణరావునగర్ గ్రామ ప్రజలులకు అంతర్గత జిఎస్సీ రోడ్లు రాబోతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది భవాని, ఉప్పాల రంగ, కొల్లి మురళి, నాగబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు రూ.10 వేలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : మట్టి ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలను అవనిగడ్డ సొసైటీ చైర్మన్ రేపల్లె శ్రీనివాసరావు సొసైటీ కార్యాలయంలో అందచేశారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల పరిధిలోని వేకనూరు గ్రామానికి చెందిన గుడివాక పూర్ణచంద్రరావు గత నెల 24 వ తేదిన మృతి చెందగా వారి కుమారుడు శివరామకృష్ణకు 10 వేల రూపాయల విలువ గల చెక్‌ను అందచేశారు. మృతి చెందిన పూర్ణచంద్రరావుకు సొసైటీలో ఖాతా ఉందని సెక్రటరీ అమ్మారావు చెప్పారు.

జగనన్న కాలనీలో మౌళిక సదుపాయాలు ఏవి ?

విశాలాంధ్ర-అవనిగడ్డ : జగనన్న కాలనీలలో లబ్ధిదారులకు ప్రభుత్వం సరైన సౌకర్యాలు కల్పించడం లేదని మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు అన్నారు. మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో బుధవారం జగనన్న కాలనీలను శేషుబాబు ఆధ్వర్యంలో మోదుమూడి గ్రామ పార్టీ అధ్యక్షులు బచ్చు నారాయణతో కలిసి పరిశీలించి మాట్లాడారు. లబ్ధిదారులకు స్థలాలు అయితే ఇచ్చారు కానీ త్వరిత గతిన గృహాలు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఏ విధమైన మౌళిక వసతులు కల్పించడం లేదని, గృహ లబ్ధిదారులతో కలిసి జనసేన పార్టీ తరుపున న్యాయపోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కమ్మిలి సాయి, బచ్చు ప్రశాంత్, జనసైనికులు కోసూరు అవినాష్, రెపల్లే రోహిత్, పప్పుశెట్టి శ్రీను, నలిగిలి రాజేష్, ఉద్దండి అంజి, మోహన్, రేపల్లె లక్ష్మణ లతో పాటు పలువురు పాల్గొన్నారు.